www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 26 ఆగస్టు 2025
5
కాకినాడ

నేటితో డిగ్రీ ప్రవేశాల ముగింపు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోరు విద్యార్థులు మంగళవారం సాయంత్రంలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ డాక్టర్ డి.సునీత సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎస్‌సి(బోటని), బిఎస్‌సి (కంప్యూటర్ సైన్స్), బిఎస్‌సి (కెమిస్ట్రీ), బిఎ(ఎకనామిక్స్), బికాం (కంప్యూటర్) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తమ కళాశాలలో స్మార్ట్ క్లాసు రూములు, అదనపు కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్

కలెక్టరేట్ ధర్నాలతో దద్దరిల్లింది. మరోపక్క కలెక్టరేట్ ఎదుట వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కరించాలని ధర్నాలు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రజకులు ధర్నా నిర్వహించారు. అలాగే ఫెన్షనర్స్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఫెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫెన్షనర్లు ధర్నా నిర్వహించారు. డ్వాక్రా విఒఎల సమస్యలను పరిష్కరించాలని విఒఎలు డ్వామా పీడీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. పీడీ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ రాస్తారోకో నిర్వహించారు.

విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ...

ప్రజాశక్తి - కాకినాడ

విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సోమవారం స్థానిక బాలాజీ చెరువు సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకూ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్రీకాంత్, ఎం.గంగాసూరిబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేస్తుందని అన్నారు. ఈ విధానాల వల్ల విద్య కేంద్రీకరణ, కాషాయీకరణ, ప్రైవేటీకరణ అవుతుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో పూర్తిగా అమలు చేయని ఈ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నికల ముందు విద్యారంగాన్ని సమూలంగా మార్పులు చేస్తామని చెప్పిన కూటమి పార్టీల నేతలు అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం చేసిన విధానాలనే అమలు చేస్తుందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్ బకాయిలు రూ.6400 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం లేదని, దీనివల్ల ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులను పరీక్షలు రాయినివ్వడం లేదన్నారు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. సంక్షేమ వసతి గృహాలకు చెందిన కొన్ని భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని, కొన్ని అద్దె భవనాల్లో అరకొరా సౌకర్యాలతో ఉన్నాయని అన్నారు. 2018లో ఇచ్చిన మెనూనే నేటికీ అమలు చేయడం దారుణమన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను రూ.3 వేలకు పెంచాలని, కాస్మోటిక్ ఛార్జీలు ప్రతి నెల ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, పాఠశాల, కళాశాల, యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధర్నా వద్దకు చేరుకున్న జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ఎస్ఎఫ్ఐ నాయకులతో చర్చించారు. ఆయా సమస్యలపై విద్యా శాఖ అధికారులతో కలిసి జాయింట్ మీటింగ్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు, సాహిత్, వాసుదేవ్, నాగరాజు, మణికంత, ఉదయ్‌కుమార్, జయరాము, సత్యం, చిన్ని, గోపాలకృష్ణ, రవి, నాని, పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

సమస్యలపై విఒఎలు

ప్రజాశక్తి - కాకినాడ

డ్వాక్రా విఒఎల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం డిఆర్‌డిఎ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆలిండియా ఉపాధ్యక్షురాలు జి.బేబీరాణి, సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో కన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ పాల్గొని మాట్లాడారు. విఒఎలకు కాల పరిమితి పేరుతో ఇచ్చిన సర్క్యులర్‌ను పట్టణాల్లోని ఆర్‌పిలకు రద్దు చేశారని, కానీ గ్రామాల్లోని విఒఎలకు ఎందుకు రద్దు చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. విఒఎలు చేసే పనులను పక్కన పెట్టి గ్రామాల్లో సోలార్ ప్లాంట్లు పెట్టుకోవాలంటూ ప్రజలను ఒప్పించేలా ఒత్తిడి చేయడం సరి కాదన్నారు. మరోపక్క కిరణా సామాన్లను సైతం విఒఎల సొమ్ములతోనే కొనుగోలు చేయించడం దారుణమన్నారు. చాలీ చాలని జీతంతో కుటుంబాలను పోషించుకుంటున్న విఒఎలకు నెలల తరబడి జీతాలను బకాయిలు పెడుతున్నారని అన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్ వర్క్‌లు చేయాలని, తక్షణమే రిపోర్టులు పైకి పంపించాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. సెల్‌ఫోన్లను ప్రభుత్వమే 5జి టెక్నాలజీతో కొత్త ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు పీడీ కార్యాలయం వద్ద ధర్నా కొనసాగింది. అయితే విఒఎల ధర్నా జరుగుతున్నా పీడీ ఏమాత్రం పట్టించుకోకుండా వెళ్లిపోవడంతో విఒఎలు రెండు గంటలపాటు రాస్తారోకో నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే పోలీసులు జోక్యం చేసుకుని పీడీని రప్పించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చేలా చర్యలు తీసుకున్నారు. తమ సమస్యలను పరిష్కరించని పక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఒఎల సంఘం నాయకులు భవాని, ఈశ్వరిబాయ్, జి.మేరీ, బి.అనంత, డి.మేరీ, ఎస్.నిర్మల, పద్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న బేబీరాణి

కనీస పెన్షన్ కోసం పెన్షనర్లు

ప్రజాశక్తి - కాకినాడ

ఇపిఎఫ్ పెన్షనర్లకు కనీస పెన్షన్ చెల్లించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఎపి ఆర్‌టిఎ జిల్లా గౌరవ అధ్యక్షులు అయితాబత్తుల రామేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. ఫెన్షనర్ల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. 2019 నుంచి పెన్షనర్ల సమస్యలను ఏ ఒక్కటి పరిష్కారం కాలేదన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎపిఎన్‌జిఒ జెఎసి సెక్రటరీ పసుపులేటి వెంకటకృష్ణ మాట్లాడుతూ ఇటీవల చీఫ్ సెక్రటరీతో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి నాయకత్వం వివిధ సమస్యలపై చర్చించడం జరిగిందన్నారు. అయినా తగిన నిర్ణయాలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. ఎపి ఆర్‌టిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఇపిఎస్ పెన్షనర్లు 80 లక్షల మంది ఉన్నారన్నారు. వీరందరికీ కనీస పెన్షన్ రూ.9000 చెల్లించాలని గత 12 సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నా మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. వీరి నుంచి సుమారు రూ.10 లక్షల కోట్లు పిఎఫ్ చందా రూపంలో కార్పస్ ఫండ్‌లో జమ చేయబడి ఉందన్నారు. ఈ మొత్తంపైన ప్రతి ఏటా రూ.60 వేల కోట్లు వడ్డీ రూపంలో జమ అవుతున్నా కేవలం రూ.14 వేల కోట్లు మాత్రమే పెన్షన్ రూపంలో చెల్లిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు ఎంబిబిఎస్.స్వామి, రామారావు, అప్పారావు, పిఎస్ఎన్.శాస్త్రి, నూకరాజు, ఆచంట రామారా యుడు, బూరిగ ఆశీర్వాదం, సూర్యారావు, వై.త్రిమూర్తులు, వై.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ ధర్నాలో మాట్లాడుతున్న యూనియన్ నేత సత్తిరాజు

హామీల అమల కోసం వృత్తిదారులు

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికల ముందు కూటమి పార్టీల నాయకులు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ రజకులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా తరతరాలుగా వెనుకబడి ఉన్న రజక వృత్తిదారులకు కూటమి పార్టీలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కోనేటి రాజు మాట్లాడుతూ ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివించినా సరైన ఉద్యోగ అవకాశాలు లేవన్నారు. అందువల్ల ఆసుపత్రి, రైల్వే, ఆర్‌టిసి, పోలీస్ శాఖలలో రజకులకు కేటాయించిన పోస్టులను వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వృత్తి ద్వారా 50 ఏళ్లకే అనారోగ్యానికి గురై బాధపడుతున్నామని, ఆ వత్తిదారులకు పింఛను సదుపాయం కల్పించాలన్నారు. పిఠాపురం అగ్రహారంలో ఉన్న ధోబిఘాట్లో తరతరాలుగా వృత్తి చేసుకుని జీవనం సాగిస్తున్నామని అది శిధిలావస్థకు చేరిందని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రజకులకు 250 యూనిట్లు ఉచిత కరెంటు, శాశ్వత నివాస ధ్రువపత్రాలు, వృత్తిదారులకు రూ.5 లక్షల రుణం ఇచ్చి దానిపై 90 శాతం సబ్సిడీ ఇవ్వాలని కోరారు. అనంతరం పిజిఆర్ఎస్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వృత్తిదారులు సిహెచ్.శ్రీనివాస్, కొడమంచిలి అప్పన్న, దమరసింగు దుర్గ, సామంతకుర్తి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న రాజు

విలీన గ్రామాల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

విలీన గ్రామాలైన ఇంద్రపాలెం, చీడిగ, తూరంగి, వలసపాకల వాకలపూడి, రమణయ్యపేట పంచాయతీల్లో నెలకున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి తిరుమలశెట్టి నాగేశ్వరరావు కోరారు. సోమవారం సిపిఎం ప్రతినిధి బృందం చింతపల్లి అజయ్‌కుమార్, తొట్టిపూడి రాజాతో కలిసి ఆయన కలెక్టర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీల ఆర్థిక పరిస్థితిని కలెక్టర్‌కు వివరించారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆయా గ్రామాలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్‌గా రూ.240 కోట్లు కేటాయించి ఆయా గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. మిగిలిన పంచాయతీలకు కేంద్రం నుంచి విడుదలైన 15వ సంఘం ఆర్థిక సంఘం నిధులు రూ.30 కోట్లను పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేయాలని డిమాండ్ చేశారు.

కలెక్టర్‌ను వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

అంకితభావంతో పని చేసే వారికి పెద్దపీట

ప్రజాశక్తి - కాకినాడ

క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే నాయకులు, కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్లమెంటు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. జిల్లా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు ఎంపికపై ప్రతిపాదనలను మంత్రి అచ్చెన్నాయుడు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నా యుడు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్లమెంటరీ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి అందరూ ఏకమై పని చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ బలం గ్రామాల నుంచి పార్లమెంట్ స్థాయికి మరింత విస్తరించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యకర్తల కష్టసాధ్యమైన పోరాటం ద్వారానే పార్టీ విజయాలు సాధిస్తుందని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే నాయకుల వివరాలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఆయా కమిటీల్లో కీలక బాధ్యతలు అప్పగిస్తామని హామీ ఇచ్చారు.

కష్టపడే వారికి తగిన గుర్తింపు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు టిడిపిలో తగిన గుర్తింపు ఉంటుందని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేపట్టిన జ్యోతుల పెదబాబుకు సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ జ్యోతుల పెదబాబు జడ్‌పిటిసిగా ప్రజలకు, పార్టీకి అనేక సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, కూటమి నాయకులు బస ప్రసాద్, మైరాల కనకారావు, బుద్ధ సూర్యప్రకాష్‌రావు, పలివెల శ్రీనివాస్, మండపాక అలక్‌రాజు పాల్గొన్నారు.

పెదబాబును అభినందిస్తున్న ఎంఎల్ఎ సత్యప్రభ

బాధితులకు అండగా ఉంటా

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. మండలంలోని చిన్న శంకర్లపూడి గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులను సోమవారం ఆయన పరామర్శించారు. ఒక్కొక్క కుటుంబానికి రూ.5 వేలు చొప్పున సాయం అందించారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని, జరిగిన ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు గౌతు స్వామి, మండల కన్వీనర్ రామిశెట్టి నాని, సర్పంచ్ ఏపూరి రామారావు, ఎంపిటిసి సభ్యులు పిల్లా చిన్నా, దాడిశెట్టి నూకపతి, దలే చిట్టిబాబు, దాడిశెట్టి చక్రధర్, ఏపూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గొల్లపల్లి అమలావతి పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయాన్ని ఇస్తున్న గిరిబాబు

పిజిఆర్ఎస్‌కు వెల్లువెత్తిన అర్జీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు 631 అర్జీలు అందాయని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి వెల్లడించారు. సోమవారంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెసి రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మనీష, డిఆర్ఒ జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్‌విఎ.సత్యనారాయణ, బిసి కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సిపిఒ పి.త్రినాథ్, జిజిహెచ్ ఎస్‌డిసి ఎన్.శ్రీధర్‌లతో కలిసి కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఆయా అర్జీలను సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు. **పెద్దాపురంలో...**స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ఐదు దరఖాస్తులు వచ్చాయని ఆర్‌డిఒ శ్రీరమణి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **పిఠాపురంలో** స్థానిక పాడా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో 53 అర్జీలు అందాయి. పాడా పీడీ ఎ.చైత్రవర్షిణి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడా ఎపీడీ వసంతమాధవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాకినాడలో అర్జీదారుతో మాట్లాడుతున్న కలెక్టర్

యూరియా కోసం రైతుల పడిగాపులు

ప్రజాశక్తి - సామర్లకోట

యూరియా కోసం సొసైటీలు, రైతు సేవ కేంద్రాల వద్ద రైతులు పడికాపులు పడుతున్నారు. సోమవారం మండలంలోని అచ్చంపేట సొసైటీ వద్ద రైతులు యూరియా కోసం బారులు తీరారు. మండల పరిధిలో 2200 ఎకరాల్లో రైతులు తొలకరి వరి సాగు చేశారు. 180 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేశారు. సీజన్ ప్రారంభం నుంచి పూర్తిస్థాయిలో ప్రభుత్వం యూరియా, డిఎపి ఎరువులను సరఫరా చేయకపోవడంతో రైతులు యూరియా కోసం తిప్పలు పడక తప్పనిస్థితి ఏర్పడింది. మండల పరిధిలో 1440 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాలు, సొసైటీల ద్వారా 1280 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసినట్లు మండల వ్యవసాయ అధికారి వంగపండు మురళీధర్ చెప్పారు. ప్రైవేట్ డీలర్ల ద్వారా 30 టన్నులు ఏరియా సరఫరా చేసినట్లు వివరించారు. రాజకీయంగా పలుకుబడి ఉన్న రైతులకు సిబ్బంది ప్రాధాన్యత ఇస్తున్నారని, సామాన్య రైతులు క్యూ లైన్‌లలో ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రైవేట్ డీలర్‌లు యూరియా ఎరువు కావాలంటే డిఎపిని కొనాలని ఒత్తిడి చేస్తున్నారు. నానో యూరియా, నానో డిఎపి విక్రయిస్తున్న రైతులు వాటిపై మొగ్గు చూపడం లేదు. వీటిని పిచికారి చేయడానికి తమకు అదనపు వ్యయం అవుతుందని రైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో యూరియా, డిఎపి ఎరువులు సరఫరా చేయాలని రైతులు కోరుతున్నారు.

యూరియా కోసం బారులు తీరిన రైతులు

సైన్స్ ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎసిటి సైన్స్ సెంటర్లో సోమవారం స్థానిక నారాయణ టెక్నో స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు రసాయన శాస్త్ర పాఠ్యాంశాల ప్రయోగాలపై అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ ఇన్‌ఛార్జ్ బుద్ధా శ్రీనివాస్ సైన్స్ ప్రయోగాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ బృందం పర్యటన

ప్రజాశక్తి - కరప

స్థానిక పిహెచ్‌సి పరిధిలోని గురజానపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సోమవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ వైద్య బృందం సందర్శించింది. సెకండ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో స్టాటిస్టికల్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ జి.గిరిగణేష్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డేటా ఎంట్రీ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ యేసురత్నం, పిహెచ్ ఎన్.సత్యనారాయణమ్మ, హెచ్‌వి సీత, సిబ్బంది పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. అన్నదానానికి అవసరమైన ఆర్థిక వనరులను టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి, అనీష్ నెహ్రూ సమకూర్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారిశెట్టి భద్రం, జంపన రవి వర్మ, వేములకొండ జోగారావు, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, దాపర్తి సీతారామయ్య, దేగల సత్తిబాబు, అరటా పోలీస్, షేక్ వల్లి, మారిశెట్టి గంగ, పుర్రె వీరబాబు పాల్గొన్నారు.

బస్సు కోసం తప్పని నిరీక్షణ

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్త్రీ శక్తి పథకంతో ఆర్‌టిసి బస్సులు ప్రయాణికులతో కిక్కిరిసిపోతున్నాయి. ముఖ్యంగా మహిళలు ఆర్‌టిసి బస్సులకే ప్రాధాన్యత ఇవ్వడంతో విద్యార్థులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజూ కళాశాలలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు బస్టాండులో బస్సుల కోసం నిరీక్షిస్తున్నారు. పిఠాపురం, గొల్లప్రోలులోని కళాశాలలకు వెళ్లే దాదాపు 500 మంది విద్యార్థులు బస్సులు ఎక్కలేకపోతున్నారు. సమయానికి కళాశాలలకు చేరుకోలేక పోవడంతో చదువులో వెనుకబడిపోతామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

కార్టూ'నిజం'



డిఎస్‌సిలో ప్రతిభను చాటిన అభ్యర్థులు

ప్రజాశక్తి - కోటనందూరు

కోటనందూరు ఎవిఎం కోచింగ్ సెంటర్లో డిఎస్‌సికి శిక్షణ పొందిన ఆరుగురు అభ్యర్థులు ఉత్తమ ప్రతిభను చాటుకుని ఉపాధ్యాయులుగా ఎంపిక కావడంపై కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అల్లు విష్ణుమూర్తి హర్షం వ్యక్తం చేశారు. మండలానికి చెందిన గుడివాడ సాయిఅంబిక 17వ ర్యాంకు, కోటనందూరు గ్రామానికి చెందిన కుప్పా వీర మణికంఠేశ్వరి 114 ర్యాంకు, రుత్తల దుర్గాభవాని 128వ ర్యాంకు, రొంగల రాజ్యలక్ష్మి 228 ర్యాంకు, దగ్గుబిల్లి నాగదుర్గస్వాతి 201వ ర్యాంకు, రాజన నీలిమ 233 ర్యాంకు, ఎర్ర స్వాతి 357 ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. తమ సెంటర్ నుంచి 65 మంది పరీక్షకు హాజరుకాగా అందులో 20 మంది ఉపాధ్యాయ పోస్టులను సాధించారని తెలిపారు. విజేతలను గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

బొక్కుసొరను కాపాడాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

సముద్ర పర్యావరణానికి దోహదపడే బొక్కు సొర చేపను కాపాడాలని ఫారెస్ట్ రేంజర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్ అన్నారు. బొక్కు సొర వారోత్సవాల సందర్భంగా చొల్లంగి పర్యాటక కేంద్రంలో విద్యార్థులకు సోమవారం అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఒలు ధనుంజయరావు, మహేష్, గోపీ, సంధ్యారాణి, ధనలక్ష్మి, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు

దాతను అభినందిస్తున్న నిర్వాహకులు

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మెయిన్ రోడ్డులోని తాళ్లూరి వారి సత్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 130 మంది యువతీ, యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి అద్దేపల్లి రమేష్ మాట్లాడుతూ కాకినాడ, పెద్దాపురం రోటరీ బ్లడ్ బ్యాంక్ అనుసంధానంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది రెండు పర్యాయాలు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. మిషన్ అన్నపూర్ణ సహాయనిధి వ్యవస్థాపకులు దేవత రాజేష్‌కుమార్ ఆధ్వర్యంలో రక్తదాతలకు పండ్లు, పౌష్టికాహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేఖర్, విఆర్‌కె.చౌదరి, జి.వెంకటేశ్వరరావు, తటవర్తి సత్యనారాయణ, లక్ష్మణరావు, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - తుని

పట్టణంలోని బాలేపల్లి సత్యవతి ఇంటిలో ఈనెల 20వ తేదీన జరిగిన చోరీకి పాల్పడిన నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి డి.శ్రీహరిరాజు వివరాలను వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం యాదవోలు గ్రామానికి చెందిన సతీష్ అలియాస్ అవంతిక రెడ్డి మూడేళ్ల క్రితం తుని వచ్చి స్థానిక హిజ్రాలతో కలిసి జీవిస్తున్నాడు. సతీష్‌కి ఆడ లక్షణాలు కలిగి ఉండడంతో రాత్రి వేళల్లో మహిళ వేషధారణలో జాతీయ రహదారిపై ఉంటూ పలువురిని ఆకర్షిస్తూ డబ్బులు సంపాదించేవాడు. అవంతిక రెడ్డికి ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రశాంత్ అనే యువకుడు పరిచయం అయ్యాడు. దీంతో వీరిద్దరూ పట్టణంలోని ఒక ఇంట్లో కలిసి ఉండేవారు. అవంతిక రెడ్డి తనను పెళ్లి చేసుకోమని ప్రశాంత్‌ను కోరింది. ఆపరేషన్ చేయించుకుని పూర్తిగా హిజ్రాగా మారితేనే తాను పెళ్లి చేసుకుంటానని ప్రశాంత్ చెప్పాడు. ఆపరేషన్‌కు రూ.5 లక్షలు ఖర్చు అవుతుందని అంచనాకు వచ్చారు. ఆ 5 లక్షలను దొంగతనం ద్వారా సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 20వ తేదీన వారు ఉంటున్న ఇంటి పక్కన ఉంటున్న బాలేపల్లి సత్యవతిపై కళ్ళల్లో కారం కొట్టి దాడి చేసి బంగారు గాజులు, బంగారు గొలుసును దోచుకుపోయారు. సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి ఈ నెల 24న తునిలో అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి బంగారు గాజులు, గొలుసు, రెండు సెల్‌ఫోన్లు, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నామని వివరించారు. నిందితులను అరెస్టు చేయడంలో కృషి చేసిన సిఐలు గీతా రామకృష్ణ, జి.చెన్నకేశవరావు, ఎస్‌ఐలు విజయ్‌బాబు, పాపారావు, సిబ్బంది యాదవ్, నాయుడు, శివయ్యలను డిఎస్‌పి అభినందించారు.

ఎరువుల షాప్‌పై 6ఎ కేసు నమోదు

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని వేట్లపాలెంలో ఉన్న సత్యసాయి ఎరువుల దుకాణంపై వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో యూరియా విక్రయాల్లో లోపాలను గుర్తించి షాపు యజమానులపై 6ఎ కేసు నమోదు చేసినట్టు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె.దుర్గాలక్ష్మి తెలిపారు. తమ తనిఖీల్లో యూరియా స్టాకు 23 బస్తాలు ఉండగా 20 బస్తాలను ఈ పోస్‌లో అమ్మినట్లు రికార్డుల్లో నమోదు చేశారని అన్నారు. మిగిలిన మూడు బ్యాగులు నిల్వలో తేడా ఉన్నందున దుకాణం యజమానిపై 6ఎ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి వంగపండు మురళీధర్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

యువకుని మృతిపై కేసు నమోదు

ప్రజాశక్తి - కరప

తమిళనాడు రాష్ట్రానికి చెందిన యువకుని మృతిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ టి.సునీత తెలిపారు. తమిళనాడు రాష్ట్రం తుతుక్కుడి జిల్లా అయ్యనరుతు మండలం గ్రామానికి చెందిన వెలువెత్తు మురుమత్తు(30), ముత్తు, అల్విన్, ముత్తయ్య పెరుమాళ్ కలిసి బొలెరో వ్యాన్లో తాటి బెల్లం అమ్మేందుకు వచ్చారు. ఈ నెల 24న పెనుగుదురు గ్రామం పరిసర ప్రాంతల్లో బెల్లంను విక్రయించారు. రాత్రి 8.00 గంటల సమయంలో బ్రాందీ కొనుక్కొని తాగి భోంచేసి పెనుగుదురులో నిద్రించారు. ఉదయం 5.00 గంటలకు పెరుమాళ్ళ ముత్తయ్య టీ పట్టుకుని వచ్చి వెలుముత్తు మురుమత్తును లేపాడు. ఎంతకీ లేవకపోవడంతో అతనిని కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. డాక్టర్లు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. పెరుమాళ్లు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పేకాడుతున్న ఏడుగురు అరెస్ట్

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల మద్యం షాపు వెనకాల పేకాట శిబిరంపై పోలీస్ సిబ్బందితో దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ జి.నరేష్ సోమవారం తెలిపారు. వివరాలు ఇవి.. చొప్పెల్ల మద్యం షాపు వెనకాల పేకాట శిబిరంపై ముందస్తు సమాచారం మేరకు పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2,650 స్వాధీనం చేసుకుని నగదు సీజ్ చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. అలాగే వారిపైనా ఏపీ గేమింగ్ యాక్ట్ పై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వ్యక్తిపై మోసం కేసు నమోదు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరంలో ఒక వ్యక్తిపై వచ్చిన ఫిర్యాదు మేరకు మోసం కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ రామ్ కుమార్ తెలిపారు. చినకొండేపూడికి చెందిన నంద్యాల త్రిమూర్తులురాజు పాల దుకాణం నిర్వహిస్తున్నారు. దుకాణంలో ఆయన స్నేహితుడు సలాది సత్యనారాయణ సాయం చేస్తున్నట్టు నమ్మించి త్రిమూర్తులు రాజు లేని సమయంలో సత్యనారాయణ గల్లాపెట్టెలోని డబ్బులను చాకచక్యంగా దొంగిలిస్తున్నట్టు ఫిర్యాదు చేశారని, దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి ప్రతిమలను వివిధ సంస్థల ఆధ్వర్యంలో ప్రజలకు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

ఏలేశ్వరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలకు మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక బాలాజీ చౌక్ సెంటర్లో 200 మట్టి వినాయకుని ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత అడపా దుర్గారావు, సీనియర్ పాత్రికేయుడు కోరాడ శ్రీనివాసరావు, ముచ్చర్ల విజయరమేష్, ఉడతల రమణారావు, కోరాడ రాజు, చాలా మల్లికార్జునరావు పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక కొవ్వూరి బసిరెడ్డి వారి సత్రం వద్ద ప్రజలకు ఉచిత మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. పెదబ్రహ్మదేవం శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిఎస్‌పి శ్రీహరిరాజు పాల్గొని వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్‌రెడ్డి, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తోటకూర సాయి రామకృష్ణ, సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ సీనియర్ జర్నలిస్ట్ అడపా వెంకటరావు, సమితి సభ్యులు పాల్గొన్నారు. అలాగే అయోధ్యరామపురం మున్సిపల్ హైస్కూల్ స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటికీ మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ అండ్ గైడ్ టీచర్లు పి.బ్రహ్మానందం, పి.నిర్మల, బిఆర్‌ఎస్.శివకుమార్, ఎన్.హరినాథ్ పాల్గొన్నారు. **గండేపల్లి** మండలం సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ క్యాంపస్‌లో శారద రామకృష్ణ సేవా సమితి పెదబ్రహ్మదేవం సభ్యుల ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రో ఛాన్సలర్. డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మట్టి వినాయక ప్రతిమలతో వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రో వైస్ ఛాన్సలర్స్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, డాక్టర్ ఎ. రమేష్, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, డాక్టర్ వానతి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు. **కోటనందూరు** స్థానిక పిహెచ్‌సి అభివద్ధి కమిటీ ఛైర్మన్ వెలగా వెంకటకృష్ణారావు తన నివాసం వద్ద మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ఉపయోగించి పర్యావరణను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెలగా వెంకటగంగాధర్, రంగనాయకులు, తదితరులు పాల్గొన్నారు. **జగ్గంపేట** స్థానిక వాకర్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడి వద్ద మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎస్‌ఐ రఘునాథరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఎలెక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ, మాజీ గవర్నర్లు కొత్త కొండబాబు, సమ్మెట సాయిరాం, జగ్గంపేట అధ్యక్షులు ముమ్మిడివరపు సురేష్, ఉపాధ్యక్షుడు కంటే ఉదయభాస్కర్‌చౌదరి, కోశాధికారి కొత్త నాగపండు, రెడ్డి సుబ్బారాయుడు, చంద్రమౌళి వెంకటశాస్త్రి, మానేపల్లి సాయి పాల్గొన్నారు. **తాళ్లరేవు** వినాయక ఉత్సవాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని తహశీల్దార్ పి.త్రినాధరావు, కోరంగి ఎస్‌ఐ పి. సత్యనారాయణ, ఎంపిడిఒ సత్యనారాయణ తెలిపారు. సోమవారం రెవెన్యూ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడారు. మండపాల ఏర్పాటు, ఊరేగింపుల నిర్వహణకు ముందస్తుగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు.

సామర్లకోటలో ప్రతిమలను అందిస్తున్న డిఎస్‌పి

కోటనందూరులో ప్రతిమలను పంపిణీ చేస్తున్న వెంకటకృష్ణారావు

ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

తాళ్ళరేవు మండల పరిధిలో 216 జాతీయ రహదారిపై తరచు జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించాలని మండల అఖిల పక్షం, ప్రజా సంఘాలు కలెక్టర్‌ను కోరాయి. కలెక్టరేట్‌లో జరిగిన పిజిఆర్‌ఎస్‌లో తాళ్లరేవు జడ్‌పిటిసి దొమ్మేటి శామ్యూల్‌సాగర్, నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, బొంతు వీరమోహన్, అత్తిలి బాబురావు తదితరులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై, ఆగష్టు నెలలలో 10 ప్రమాదాలు జరిగాయని, 20 మంది మృతి చెందారని వివరించారు. జాతీయ రహదారి పూర్తిస్థాయిలో నిర్మాణం కాకపోవడం తోనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని,, కావున ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ప్రజాసంఘాల నాయకులు

రైతు సంక్షేమం కోసం కృషి : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - పెద్దాపురం

రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం మండలంలోని కట్టమూరు గ్రామంలో ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన పంటలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యాన శాఖ శాస్త్రవేత్తలు, అధికారులు ఉద్యాన వన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వివరించారు. ఈ సదస్సులో డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, నాయకులు పాలకుర్తి శ్రీనుబాబు, వి.పట్టాభి , రామిరెడ్డి, డి.రవీంద్ర, జివివి.ప్రసాద్, ఎడిఎ ఎన్.దైవకుమార్, ఉద్యాన అధికారి కెఎస్.శైలజ, ఎఒ సంజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కోసం రైతుల ధర్నా

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్థానిక విశాల సహకార పరపతి సంఘం వద్ద ఎరువుల కోసం సోమవారం రైతులు ధర్నా చేపట్టారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించడం లేదని గత 15 రోజులుగా సొసైటీ వద్ద రోజూ తిరుగుతూనే ఉన్నా పట్టించుకునే నాథుడే లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాల వల్ల కొంతమేర నష్టపోయిన రైతులకు తక్షణం యూరియా, డిఎపి అందించాలని ధర్నా చేపట్టారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గొల్లప్రోలు పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

వికలాంగుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

వికలాంగుల పెన్షన్‌దారుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. సోమవారం జరిగిన పిజిఆర్‌ఎస్‌లో వికలాంగుల సంఘం జెఎసి నాయకులు కొండలరావు, వి.గుర్రయ్య, ఎం.రాజు, పి.లోవ రాజు, పిజి.రాజు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రకాల వైకల్యాలు కలిగిన వికలాంగులకు శాశ్వత రీతిన వైకల్యాల శాతాలను నిర్ధారించి ధ్రువీకరణ పత్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అయితే కొన్ని లోపాల వలన వైకల్య శాతాలను గుర్తించే ప్రక్రియలో అనేక పొరపాట్లు జరగడం వలన అర్హులైన వికలాంగులను అనర్హులుగానూ, అనర్హులైన వికలాంగులను అర్హులుగాను సదరం సర్టిఫికెట్లు మంజూరయ్యాయన్నారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరించి అర్హత ఉన్న వికలాంగులందరికీ పెన్షన్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలనికోరారు.

వినతిపత్రం అందిస్తున్న జెఎసి నాయకులు

మరిడమ్మకు రూ.13.98 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మకు ఆలయ హుండీల ద్వారా రూ.13,98,965 ఆదాయం సమకూరిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి అన్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త చింతపల్లి శ్రీహర్ష, సిఎఫ్ఒ వివి.పల్లంరాజు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది సమక్షంలో హుండీల్లోని ఆదాయాన్ని లెక్కించారు. 34 రోజుల కాలానికి సంబంధించి సాధారణ హుండీలను లెక్కించగా రూ.13,82,449, అన్నదాన హుండీల ద్వారా రూ.16,516 ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు ఐవి.ప్రసాద్‌శర్మ, ఎన్‌వి.అవదాని, శంకర్, ఆసాధులు రాయి నాని, రామచంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

వేతన బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

పంచాయతీ కార్మికులకు బకాయి జీతాలను చెల్లించాలని ఎపి గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. సోమవారం యూనియన్ నాయకులు సిహెచ్.అజయ్‌కుమార్, టి.రాజా, యేసు పిజిఆర్‌ఎస్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిహెచ్.అజయ్‌కుమార్ మాట్లాడుతూ కాకినాడ రూరల్ మండలంలోని పలు పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని కోరారు. స్వచ్ఛతా ర్యాలీలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలను ప్రశంసించిన సిఎం కార్మికులకు సరిపడే జీతాలు, ప్రభుత్వ సెలవులు, వారి ఆరోగ్యంపై శ్రద్ధ లేదన్నారు. జిఒ నెంబర్ 551 ప్రకారం గుర్తింపు కార్డులు, కనీస వేతనం, పిఎఫ్, ఇఎస్‌ఐ అమలు చేయడం, టెండర్ల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పులను ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా రూ.10 లక్షలు చెల్లించాలని, దహన సంస్కారాలకు రూ.20 వేలకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, ఏసు, భద్రం సూరిబాబు పాల్గొన్నారు.

నేడు మార్కెట్ కమిటీ పరిచయ వేదిక

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యుల పరిచయ వేదిక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వాలు తిమ్మాపురం రహదారిలోని డి కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ నూనె మంగాలక్ష్మి, కమిటీ సభ్యులు మాదిరెడ్డి చంద్రశేఖర్, చాగంటి వీరలక్ష్మి, గోలి దేవి, గురజారపు దుర్గా భవాని, గుత్తుల సూర్యావతి, జల్దాని సుబ్రహ్మణ్యం, కొమ్మిరెడ్డి వీరసత్యవేణి, రేలంగి వెంకటరావు, సైనం సాల్మన్‌రాజు, నాగబాబు, త్సలికి దుర్గ పాల్గొంటారని తెలిపారు.

ఆటో తిరగబడి పలువురికి గాయాలు

ప్రజాశక్తి - నల్లజర్ల

పోలవరం కుడి కాలువ వంతెనపై గోతుల్లో ఆటో తిరగబడి నలుగురికి తీవ్ర గాయాలు కాగా మరో నలుగురికి స్వల్ప గాయాలైన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మండలం ఆగుదీపాడు శివారు రావిగుంటకు చెందిన 10 మంది కొయ్యలగూడెం వెళుతుండగా కారును తప్పించబోయి ఆటో గోతిలో పడి తిరగబడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి వారిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల శివారులో ఒక కొబ్బరి తోటలో కోడిపందేలు ఆడుతున్నట్టు అందిన సమాచారంతో నల్లజర్ల సిఐ బాలసౌరి తన సిబ్బందితో దాడి చేసి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. 18 కార్లు, 4 బైకులను రూ.35 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్టు సిఐ తెలిపారు.

యానాం వార్తలు

ధర్నా చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

వేతన బకాయిల కోసం సిబ్బంది ధర్నా

ప్రజాశక్తి - యానాం

తమకు రావాల్సిన బకాయి వేతనాలను చెల్లించాలని కోరుతూ సిబ్బంది స్థానిక జెండా స్తంభం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని, వేతనాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే బకాయి వేతనాలను విడుదలచేయాలని, సెవెంత్ పే పెండింగ్ క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందికి సెటిల్మెంట్ డబ్బులు పూర్తిగా చెల్లించలేదని అన్నారు. ప్రభుత్వం స్పందించి ప్రతి నెల వేతనాలు అందించేలా చరక్యలు తీసుకోవాలని కోరారు.

పోతులూరులో గిరిబాబు పర్యటన

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని పోతులూరు గ్రామంలో వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా అందినట్లు ప్రచారం చేస్తుందన్నారు. అనంతరం గ్రామంలో సతీవియోగంతో బాధపడుతున్న కోలా పాపారావును ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నాని, శెట్టి సత్తిబాబు, చక్కపల్లి నాగేశ్వరరావు, రేఖా కృష్ణార్జున పాల్గొన్నారు.

గ్రామంలో పర్యటిస్తున్న గిరిబాబు

క్లాప్ వాహన డ్రైవర్స్‌తో చర్చలు

ప్రజాశక్తి - కాకినాడ

నగర పాలక సంస్థకు చెందిన క్లాప్ వాహన డ్రైవర్స్‌తో సోమవారం స్వయంభూ ట్రాన్స్‌పోర్ట్ ప్రైయివేటు లిమిటెడ్ కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు కల్లూరి విజయ్, రాజేష్ చర్చలు జరిపారు. ఉద్యోగ భద్రత, సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. సిఐటియు నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, క్లాప్ వాహన డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు ఇస్మాయిల్ మాట్లాడుతూ 2024 జనవరి నుంచి డ్రైవర్స్‌కి పిఎఫ్, ఇఎస్‌ఐ చెల్లించాలని, వాహనం రిపేరు వస్తే డ్రైవర్స్‌కి ఆప్సెంట్ వేయడం తగదని, సెలవు తీసుకుంటే వారాంతపు సెలవు అమలు చేయకుండా జీతంలో కోత విధించడం తగదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని, దసరాకి బోనస్ ఇప్పించాలని, డ్రైవర్స్‌కి గుర్తింపు కార్డులు ఇప్పించాలని, వాహనాలు కండిషన్‌లో ఉండేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. దీనిపై కల్లూరి విజయ్ మాట్లాడుతూ 2024 జనవరి నుండి 2025 జనవరి వరకు పిఎఫ్ చెల్లించడం జరిగిందని, తదుపరి ఫిబ్రవరి నుంచి జూలై వరకు చెల్లిస్తామన్నారు. ఈ చర్చల్లో యూనియన్ నాయకులు శివ శ్రీను, దుర్గా ప్రసాద్, రాము, కుమార్, సంతోష్, విక్టర్, దుర్గా ప్రసాద్, గంగాధర్, సూరిబాబు, రాము, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE :: KAKINADA
I.A. 300/2023, I.A. 301/2023 & I.A. 302/2023 IN O.S. 287/2020
Between :
ADDURI SEETHADEVI ...Plaintiff
and
KEERTI VENKATESWARA RAO & OTHERS ...Defendants

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన కీర్తి సాయి రాజేష్ అను మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.02-09-2025వ** తేదీకి వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయం **గం.10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరయ్యి మీ యొక్క ఆక్షేవణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
కట్టా వేణు, అడ్వకేట్
దంటువారి వీధి, కాకినాడ.
కాకినాడ
ది.25-08-2025
సెల్: 98495 48272

NAME CHANGE
I,**CHEBROLU SWARUPA RANI**(Old Name), W/o(Late)**Venkata Chakradhara Rao**, residing at D. No. 25-6-19, Ganjam Vari Street, Temple Street, Kakinada, Kakinada District, Andhra Pradesh – 533001, hereby declare that I have changed my name from **CHEBROLU SWARUPARANI** to **CHEBROLU SWAROOPA RANI**.Hence forth, I shall be known as **CHEBROLU SWAROOPA RANI** for all purposes.

పత్రికా ప్రకటన

కీ॥శే॥ జనిపల్లి ఎస్తేరమ్మ (లేటు)

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి పంచాయతీ వాడపర్రు,D.No.4-12, కాపురస్తులు **జనిపల్లి ఎస్తేరమ్మ,W/o.డేవిడ్,(లేటు)** గారి కుమార్తె మెండి విజయ కుమారి ఇచ్చిన పత్రికా ప్రకటన.

నా **తల్లి జనిపల్లి ఎస్తేరమ్మ గారు** భీమనపల్లి పంచాయతీ పాతాళదిబ్బ గ్రామంలో మా ఇంటి వద్ద **12-7-2022 సం॥రంలో** మరణించారు. వీరి మరణం భీమనపల్లి గ్రామపంచాయతీ నందు నమోదు కాలేదు. ఏమైనా అభ్యంతరాలు ఉన్న ఎడల **పది రోజులలో** తెలియజేయగలరు.

మెండి విజయ కుమారి
W/o.చంద్రరావు, D.No:10-200/1
పాతాళ దిబ్బ గ్రామం
భీమనపల్లి పంచాయతీ, ఉప్పలగుప్తం మండలం
సెల్ నెం.8179300812.

CHANGE OF NAME
Goluguri Nikhileswara Reddy, S/o Goluguri Narayana Reddy and Residing at Bapuji Nagar, 2-6-23-2, Nidadavole, East Godavari Dist, AP. Changing My Name from **Goluguri Nikhileswar Reddy (Old Name)** to **Goluguri Nikhileswara Reddy, S/o Goluguri Narayana Reddy (New Name).** Hence forth iam beeing Called as **Goluguri Nikhileswara Reddy (New Name)** and Mention in My **Passport No.U26981236.**

IN THE COURT OF THE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE, KAKINADA
O.S. No.849/2020
Between:
Rajamandrapu Ramachandra Rao ...Plaintiff
and
Chintakula Rama Mohana Rao ...Defendant
To: Defendant:
Chintakula Rama Mohana Rao,
S/o. Nageswara Rao, Business, D.No.1-125/1, Venkatapuram, Kakinada Rural Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం ది. **09-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్. కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుభద్ర ఆర్కేడ్, కాకినాడ
సెల్: 9849715132

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు. కాకినాడ
O.S.No.41/2025
Between:-
శ్రీ సిద్ధి వినాయక భక్తజన సేవా సంఘం Rep by its ప్రెసిడెంట్, పిల్లి వెంకటరమణ S/o. నాగన్న, పాతగైగొలుపాడు, రమణయ్యపేట, కాకినాడరూరల్ **...వాది**
మరియు
మున్నంగి ఆల్ రీడ్స్&. వగైరాలు **...ప్రతివాదులు**
టు. 3వ ప్రతివాది మున్నంగి ప్రవీణ్ కుమార్ S/o. కాసులు, పోలీస్ కానిస్టేబుల్, డోర్‌నెం.3-78/2, పాతగైగొలుపాడు గ్రామం, రమణయ్యపేట పంచాయితీ, కాకినాడ రూరల్ మండలం,కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.05-09-2025 సం॥రం.** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
చేబ్రోలు కనకాచారి
అడ్వకేట్, డో.నెం.3-163
పాతగైగులపాడు,కాకినాడ
సెల్.9948599037

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు. కాకినాడ
I.A.No.15/2025 in O.S.No.41/2025
Between:-
శ్రీ సిద్ధి వినాయక భక్తజన సేవా సంఘం Rep by its ప్రెసిడెంట్, పిల్లి వెంకటరమణ S/o. నాగన్న, పాతగైగొలుపాడు, రమణయ్యపేట, కాకినాడరూరల్ **...పిటిషనర్/ప్రతివాది**
మరియు
మున్నంగి ఆల్ రీడ్స్&. వగైరాలు
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
టు. 3వ రెస్పాండెంటు మున్నంగి ప్రవీణ్ కుమార్ S/o. కాసులు, పోలీస్ కానిస్టేబుల్, డోర్‌నెం.3-78/2, పాతగైగొలుపాడు గ్రామం, రమణయ్యపేట పంచాయితీ, కాకినాడ రూరల్ మండలం,కాకినాడ జిల్లా.

పై నెంబరు పిటిషన్ లో 3వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.05-09-2025 సం॥రం.** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను. లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.
శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
చేబ్రోలు కనకాచారి
అడ్వకేట్, డో.నెం.3-163
పాతగైగులపాడు,కాకినాడ
సెల్.9948599037

IN THE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE : KAKINADA
A.S.No.188/2018
Between:
Kancherla Subba Lakshmi and 3 Others ...Appellants
and
Sabbina Veera Rajendra Lakshmi Prasad (Died) and 4 Others ...Respondents
RESPONDENTS:
2) Sabbina Sujatha, W/o. (late) Sabbina Veera Rajendra Lakshmi Prasad, Aged 30 years, House wife, Flat No.302, I-Block, Jewel Meadows Apartment, Sarpavaram, Kakinada Rural Mandal, Kakinada District, Kakinada ADJ Jurisdiction.
3) Sabbina Harika Sri Chowdary, D/o. (late) Sabbina Veera Rajendra Lakshmi Prasad, Hindu, Aged 10 years, Student, Flat No.302, I-Block, Jewel Meadows Apartment, Sarpavaram, Kakinada Rural Mandal, Kakinada District, Kakinada ADJ Jurisdiction.
4) Sabbina Prateek Nandan, S/o. (late) Sabbina Veera Rajendra Lakshmi Prasad, Hindu, Aged 9 years, Student, Flat No.302, I-Block, Jewel Meadows Apartment, Sarpavaram, Kakinada Rural Mandal, Kakinada District, Kakinada ADJ Jurisdiction.
5) Sabbina Prajwal Nandan, S/o. (late) Sabbina Veera Rajendra Lakshmi Prasad, Hindu, Aged 1 year, Calling Nil, Flat No.302, I-Block, Jewel Meadows Apartment, Sarpavaram, Kakinada Rural Mandal, Kakinada District, Kakinada ADJ Jurisdiction.
(No's 3 to 5 being minors represented through their mother and natural guardian Sabbina Sujatha no.2)

సదరు పై నెంబరు గ్రంథమున శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు జారీ చేయించినప్పటికీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయావన చేయుచున్నారు. కావున మీరు **ది.16-09-2025 సం॥ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై, మీరు స్వయంగా కానీ మీ ప్లీడరు గారి ద్వారా గానీ మీ అభ్యంతరములు తెలియచేసుకోవలెను, లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
// By Court Order//
KATTA BAHUDEVATA PRATAP KUMAR, BATHALA NARESH, Advocates
D.No. 9-11-23, Flat No. 4, R.K. Apartments, Nookalamma Temple Street, Gandhi Nagar KAKINADA - 4. Cell: 98480 36321

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) అమలాపురం వారి కోర్టులో
O.S.No.39/2021
Between:-
గొవ్వాల ఉమామహేశ్వరరావు ...వాది
మరియు
గొవ్వాల శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వగైరా ...ప్రతివాద్లు
టు. అవిజ నీరజ W/o.సంపత్ కుమార్ C/o.గొవ్వాల శ్రీ రమేష్ చంద్ర,డో.నెం.1-1-42/1, రావులచెరువు, అమలాపురం, డా॥బిఆర్॥అంబేద్కర్ కోనసీమ జిల్లా.
యిందలి వాది, మీ పైన మరియు యితర ప్రతివాదులపై ఉమ్మడి కుటుంబాస్తుల విభాగము కోరుచూ ఈ దావా దాఖలు చేసినారు. యిందలి దావాలో మీకు ఎన్నిసార్లు సమన్లు నోటీసులు పంపించినను మీరు ఉద్దేశపూర్వకముగా తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున ఈ దావా **ది.08-09-2025** వ తేదీనాటికి వాయిదా వేసినారు. కావున **ది.08-09-2025** ఉదయం **10.30ని॥లు** లగాయితు శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియజేసుకోవలసిందిగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల రీత్య తెలియజేయడమైనది.
N.S.N.Murthy
అమలాపురం — వాది తరపున అడ్వకేట్
ది.25-08-2025 — అమలాపురం

మహారాజశ్రీ అమలాపురం సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.A.No.107/2021 in E.P.No.14/2019 in O.S.No.56/2014
Between:-
పెనుమత్స గోపాలకృష్ణంరాజు ...పిటిషనర్-డి.హెచ్.ఆర్
మరియు
గొట్టుముక్కల వీరభద్రరాజు (డైడ్) వగైరా ...రెస్పాండెంట్లు
4. గొట్టుముక్కల మురళి ప్రసాద రాజు, తండ్రి: (లేటు)వీరభద్రరాజు, రెడ్డివారితోట, టి. కొత్తపల్లి, ఐ. పోలవరం మండలం, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా
...4వ రెస్పాండెంటు-ప్రపోజ్ 4వ జె.డి.ఆర్
పైన తెలిపిన డి.హెచ్.ఆర్ జె.డి.ఆర్ గొట్టుముక్కల వీరభద్రరాజుపై డిక్రీ బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేసిన పై నంబరు ఇ.పి.లో ఆయన చనిపోయినందున మీ వగైరాలను ఆయనకు వారసులుగాను మరియు 2 నుండి 4 జె.డి.ఆర్ లుగా చేర్పించమని దాఖలు చేసిన పై నంబరు పిటిషనులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను, మీరు సదరు అడ్రసులోనే ఉంటూ కూడా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పిపంపుచున్నందున పేపరు పబ్లికేషన్‌ద్వారా నోటీసులు అమలు జరుపుటకు శ్రీకోర్టువారు ఆర్డరు వేసినారు.కావున సదరు పిటిషనులో **ది.10-09-2025** తేదీని పైకోర్టు వారి ఎదుట ఉదయం **10.30 గం॥లకు** స్వయంగా గాని, వకీలు ద్వారాగాని హాజరై మనవి చేసుకోనిచో ఇ.పి మీ పరోక్షమందు తీర్మానించబడును.
(కోర్టు వారి ఆర్డరు ప్రకారం)
శ్రీఎన్.వి.కె.శర్మ
అమలాపురం — అడ్వకేట్,అమలాపురం
ది.24-08-2025 — సెల్.9849142007

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE SENIOR DIVISION AMALAPURAM
IP NO 22 of 2022
Between:-
Yarramsett Satya Subrahmanayam, S/o. Satyanarayana, ISV Residency, Flat No 102, Vaddigudem, Amalapuram ...Petitioner
Vs
Respondents 5,18,21to25
1. Varahi Traders, Prop: Kotipalli Padma Manikanta @ Nani S/o. Krishna Rao, D No 3-211, Sivalayam St., Sivadevuni Chikkala, Palakol Mandal, W G Dist
2. T Krishna Sunil, S/o. Suryanarayana Murthy, F-9, Jangareddigudem WG Dt
3. Meesala Rajasekhar @ Chandra Sekhar, S/o. Appalanaidu, D No 10-51-6/3/10, Uma Maheswari Gardens, Flat No GF-F, Kailasametta, Waltair, uplands, Visakhapatnam
4. Bonagiri Rajarao, S/o. Kondaiah, Komarigiripatnam, Allavaram Mandal
5. Sandhya Marines, rep by authorized person, Gunadala, Vijayawada
6. Saripella Manikantha Varma, S/o. Ramachandra Raju, Near Elementary School, K Jagannadhapuram, Ainavilli Mandal
7. Mekala Balaji, S/o. Mohan, Daba Gardens, Amalapuram
...Respondents 5, 18, 21 to 25
The above named petitioner has instituted the above Insolvency petition U/Sec 6, 7, & 10 of Provincial Insolvency Act to adjudicate him as an insolvent and the same stands posted to **10-09-2025 at 10.30 AM** for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court **at 10.30 AM** and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.
(by the orders of the Hon'ble court)
M.Adinarayana Rao
Advocate
Amalapuram — Amalapuram
Dt.24-08-2025 — Cell.9848059496